క్లుప్తంగా

డ్రై డే పాటించాలి

ఖానాపూర్: గ్రామాల్లో ప్రతిఒక్కరూ మంగళ, శుక్రవారాల్లో డ్రైడే పాటించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పాతతర్లపాడ్ గ్రామంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి నిల్వనీటిని పారబోశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫ్యాన్లు అందజేత



ఫ్యాన్లు అందిస్తున్న సుదర్శన్

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో ఉన్న లక్ష్మీ నరసింహ కల్యాణ మండపానికి సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ శుక్రవారం 15 ఫ్యాన్లు, రూ.5వేల నగదు అందజేశారు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నిర్వాహకులు సాహెబ్‌రావు, సీఈఓ అనిల్, పీఆర్వో క్రాంతి, కాంగ్రెస్ నాయకులు పాపెన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు రుణాలు వినియోగించుకోవాలి



ట్రాక్టర్‌ను అందిస్తున్న దేవేందర్‌రెడ్డి

భైంసారూరల్: మిర్జాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇచ్చే రుణాలను వినియోగించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండేగాం గ్రామానికి చెందిన అనసూయబాయికి ట్రాక్టర్ రుణం మంజూరు చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చాకెటి లస్మన్న, డైరెక్టర్లు చంద్రకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు పండిత్‌రావుపటేల్, సీఈఓ రాజేందర్, సిబ్బంది శ్రావణ్ తదితరులు ఉన్నారు.

చెక్కులు పంపిణీ



చెక్కులు అందిస్తున్న నారాయణ్‌రావు

భైంసాటౌన్: పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి నారాయణ్‌రావు పటేల్ పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, రాంచందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న మహేశ్వర్ రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గీత కార్మికులకు కాటమయ్య రక్ష(సేఫ్టీ) కిట్లను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో శిక్షణ పూర్తి చేసుకున్న గీతకార్మికులు సేఫ్టీ కిట్స్‌ను అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం



సన్మానిస్తున్న ఉద్యోగులు

కుంటాల: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ఏడుగురు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. శుక్రవారం వారిని గ్రామంలో కల్లూర్ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ముత్యం, ఏపీవో గట్టుపల్లి నవీన్, కార్యదర్శి సంధ్యారాణి, బరుకుంట నవీన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

కడెం: మండలంలోని సారంగపూర్‌లో ఐదు గ్రామాలస్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం టీఆర్‌ఎస్వీ పశ్చిమ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల నరేశ్ ప్రారంభించారు. యువత చెడు వ్యసనాలకు దూరం ఉండి, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, నవీన్, కోల నరేశ్, నాగరాజు, రాజేందర్, నగేశ్, రాజన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

దుర్గామాత.. అభయప్రదాత

• మండపాల వద్ద హోమాలు, పూజలు నిర్వహించిన భక్తులు

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని కుర్మేవాడ, బోయవాడలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపాల వద్ద శుక్రవారం పురోహితులు యుగంధర్‌శర్మ, నరహరిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ హోమంలో దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

దుర్గామాత వద్ద అగ్నిగుండం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో తొమ్మిదోరోజు మహిషాసురమర్దినిగా అమ్మవారు దర్శనమిచ్చింది. శుక్రవారం రాత్రి పురోహితులు యుగంధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని స్మరించుకుంటూ అగ్నిగుండం లోంచి నడిచి వెళ్లారు. గత పదేళ్లుగా అగ్నిగుండం దాటుతున్నట్లు భక్తులు పేర్కొన్నారు.

తానూరు: మండల కేంద్రంతోపాటు ఉమ్రి(కే)లో దుర్గాదేవి మండపాల వద్ద భక్తులు హోమం నిర్వహించారు. దంపతులు పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జనం నిర్వహించారు. వీధుల గుండా దుర్గాదేవి శోభాయాత్ర నిర్వహించి ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా మహిషా సు రవదిని విగ్రహాన్ని భక్తులు దహనం చేశారు.

ఖానాపూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం దుర్గాదేవి మండపాల వద్ద ఉత్తరపూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, శ్యాంనాయక్ దంపతులు వారి నివాసంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి ప్రతిమ వద్ద పూజలు చేశారు. ఖానాపూర్‌లోని విద్యానగర్ మండపంలో జరిగిన ఉత్తరపూజలో ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు పైడిపెల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు. పద్మావతినగర్ మండపం వద్ద మాజీ మంత్రి ఐకేరెడ్డి (పీఏ) కృష్ణంరాజును శాలువాతో సన్మానించారు.



కుంటాల : కల్లూరులో దుర్గాదేవి మండపం వద్ద హోమంలో పాల్గొన్న దీక్షాపరులు



నర్సాపూర్(జి): అగ్నిగుండం దాటుతున్న భక్తులు



ఖానాపూర్: మండపం వద్ద భక్తులు



లక్ష్మణచాంద: మల్లాపూర్‌లో అమ్మవారి వేషధారణలో చిన్నారులు



ఖానాపూర్‌లో దుర్గామాత శోభాయాత్ర

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్ దుర్గాదేవి మండపం వద్ద చిన్నారులు అమ్మవారి తొమ్మిది వేషధారణల్లో ఆకట్టుకున్నారు.

లక్ష్మణచాంద: మండలంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజైన శుక్రవారం అమ్మవారు భక్తులకు మహిషా సురమర్దిని రూపంలో దర్శనమిచ్చింది.

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం హోమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

దసరా ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న రాంలీలా మైదానంలో శనివారం జరిగే దసరా ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం పరిశీలించారు. రావణవధలో భాగంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహ ప్రతిమలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించారు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజం సురేశ్, వ్యవస్థాపకుడు అల్లాడి వెంకటేశ్వర్లు, రాచమల్ల రాజశేఖర్, నాయిని సంతోష్, బండారి కిశోర్, తుమ్మనపెల్లి లక్ష్మణ్, మంత్రరాజం దేవేందర్, రాజేందర్, రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్, రాచాపూర్ గ్రామాల్లో శుక్రవారం దసరా ఏర్పాట్లను ఎంపీడీవో రాధ పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీవో అమీర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

నియామకం

కుంటాల: ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్,మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికలకు కుంటాల మండల కన్వీనర్‌గా సాయి సూర్యవంశీ, కోకన్వీనర్‌గా సగ్గం ముత్తేశ్‌ను నియమించింది. తమ నియామకానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి, పైడిపల్లి గంగాధర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

• డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు

నిర్మల్‌చైన్‌గేట్: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరమని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్మల్ పట్టణం, సారంగపూర్, లక్ష్మణచాంద, సోన్, మామడ మండలాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈసందర్భంగా శ్రీహరిరావు, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాందేడాపు చిన్నూ, సారంగపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి,అప్పాల ప్రభాకర్, వివిధ మండలాల అధ్యక్షులు తదిదరులు ఉన్నారు.



చెక్కులు అందుకున్నవారితో శ్రీహరిరావు

శ్రీహరిరావును కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్లు

నిర్మల్‌చైన్‌గేట్: ఇటీవల నియమితులైన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి, సారంగపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆదితోపాటు ఆలయ కమిటీ సభ్యులు తన క్యాంపు కార్యాలయంలో శ్రీహరిరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో నియమించినందుకు శ్రీహరిరావుకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



కుంటాల: నిమజ్జనానికి వెళ్తున్న మహిళలు



రాయపూర్‌కాండ్లీలో బతుకమ్మలతో మహిళలు

లోకేశ్వరం/కుంటాల: లోకేశ్వరం మండలం రాయపూర్‌కాండ్లీలో, కుంటాల మండలం కొత్తవెంకూర్‌లో శుక్రవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మల వద్ద మహిళలు, యువతులు ఆడిపాడారు. అనంతరం ప్రధానవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

‘బీజేపీ నాయకులపై కేసులు ఎత్తివేయాలి’

నిర్మల్‌చైన్‌గేట్: ప్రజా సమస్యలపై పోరాడే బీజేపీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిర్మల్‌లో తమకు వేతనాలు ఇవ్వాలని.. పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులు నిరసన చేపట్టడంతో అన్ని వార్డులు అపరిశుభ్రంగా మారాయన్నారు. కార్మికుల సమస్యను మున్సిపల్ అధికారులకు వివరించే ఉద్దేశంతో బీజేపీ నాయకులు.. చెత్తను మున్సిపల్ కార్యాలయానికి తీసుకెళ్లారన్నారు. ఈ నిరసనతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదని.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జోక్యం చేసుకొని కార్మికుల సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారన్నారు. కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించారని పోలీసులు.. బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. పట్టణ ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న మున్సిపల్ కమిషనర్‌పై హైకోర్టులో పిటిషన్ వేసేందుకు వెనకాడబోమన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే బీజేపీ నాయకులకు కేసులు కొత్తకాదని.. పోలీసులు అత్యుత్సాహంతో కేసులు కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు చేయకపోవడం హిందువుల పట్ల వివక్ష చూపడమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, బీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పొన్నం నారాయణగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నరేశ్, అల్లం భాస్కర్, ప్రకాశ్, బట్టు లింబాద్రి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సన్మానం

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన ఈటెల శ్రీనివాస్ నిర్మల్ ఏఎంసీ(వ్యవసాయ మార్కెట్ కమిటీ) వైస్ చైర్మన్‌గా ఈటెల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం లక్ష్మణచాందలో అతడిని పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, నాయకులు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

బాబా ఆలయంలో సప్తాహం ప్రారంభం

కుంటాల: దేవీనవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో శుక్రవారం సప్తాహ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు మంగళస్నానం, అలంకరణ, అర్చన, హారతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



వేడుకలు ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నేడు ఎల్లమ్మగుట్టపై జాతర

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్‌లో ఎల్లమ్మగుట్ట జాతరకు సిద్ధమైంది. ఏటా దసరా పండుగ సందర్భంగా రెండు రోజులపాటు జాతర నిర్వహిస్తారు. ఇదే గుట్టపై చింతచెట్టు కాండంలో స్వయంభుగా దుర్గామాత రూపం వెలిసింది. రోజు వందలాది మంది భక్తులు తరలివచ్చి సింహసమేత స్వయంభు దుర్గమ్మ వద్ద పూజలు చేస్తున్నారు. దీంతో గ్రామంలో ఎక్కువ మంది భవానీదీక్ష స్వీకరించారు. ఆధ్యాత్మిక బాటలో నడుస్తూ.. దుర్గమ్మ పూజల్లో పాల్గొంటున్నారు.

ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

ఎల్లమ్మగుట్ట వద్ద జాతరకు శనివారం వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయం వద్ద తినుబండారాలు, పూజసామగ్రి, ఆటబొమ్మలు, గాజులు, మిఠాయిలు విక్రయించే దుకాణాలు వెలిశాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు.



ఎల్లమ్మ ఆలయం, ఇన్‌సెట్లో అమ్మవారి ప్రతిమ

ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

లోకేశ్వరం: ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆర్‌ఎస్‌ఎస్ కార్యనిర్వాహకుడు నాగేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లోకేశ్వరం, పుస్పూర్ గ్రామాల్లో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా భరతమాత్ర చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. నాగేశ్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ 99 ఏళ్లు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుమన్, రెడ్డిశెట్టి శ్రీనివాస్, చిన్నారావు, సుభాశ్, వీడీసీ సభ్యులు ఉన్నారు.



లోకేశ్వరంలో భరతమాతకు పూజలు చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యనిర్వాహకుడు నాగేశ్

ఉపాధ్యాయులను నియమించాలి

కడెం: మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భుక్యా రాజేశ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవలే నియమితులైన టీచర్లను మారుమూల, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో నియమించాలన్నారు. వారి వెంట ఉపాధ్యాయ సంఘ నాయకులు భిక్షపతి, సాయన్న, అడెల్లు తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. పొంచి ఉన్న ముప్పు



కుంటాల: ఇటీవలి వర్షాలకు మండలంలోని ఓలా నుంచి లింబా(కె) వెళ్లే మార్గంలో కల్వర్టు వద్ద రోడ్డు కోతకు గురైంది. రాకపోకలు సాగించే వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: క్రాంతికుమార్, పీఆర్, ఏఈ, ఫోన్: 950530 9555

ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని మోహన్‌రావ్ ప టేల్ ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రీడింగ్ రూంలో చదివిన వారిలో ఇటీవల పది మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించా రు. శుక్రవారం వారిని ట్రస్ ఆధ్వర్యంలో ఘ నంగా సన్మానించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువత ఉద్యోగాలు సాధించేందుకు రీడింగ్ రూం ఏర్పాటు చేశామన్నారు. వారిలో కొందరు ప్రభుత్వ కొ లువులు సాధించడం గర్వంగా ఉందన్నారు.

గట్టు మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

భైంసాటౌన్: పట్టణంలోని గట్టు మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయంలో మెట్ల నిర్మాణం, చుట్టూ సీసీ తోపాటు షెడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గట్టు మైసమ్మ అందరిని చల్లంగా చూడాలని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీజేపీ నాయకులు గంగాధర్, భీంరావు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఖానాపూర్: దసరా పండుగ నేపథ్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రాంలీలా మైదానంలో ఈనెల 12న నిర్వహించే రావణాసురుడి వధ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును హిందూ ఉత్సవసమితి నాయకులు కోరారు. శుక్రవారం ఉట్నూర్‌లో ఎమ్మెల్యేను కలిసి వేడుకలకు రావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి పట్టణ అధ్యక్షుడు మంత్రరాజం సురేశ్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యాం, అల్లాడి వెంకటేశ్వర్లు, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేందర్ ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు